TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 40 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.03.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## రైతుల సాధికారత లక్ష్యంగా బ్యాంకింగ్ సేవలు ఉండాలి : రాష్ట్రపతి ద్రౌపది



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: రైతుల సాధికారత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భారతదేశ బ్యాంకింగ్ రంగం ప్రాధాన్యతగా ఉండాలి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మంగళవారం తమిళనాడులోని చెన్నైలో జరిగిన సిటీ యూనియన్ బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆమె ప్రసంగించారు. స్టార్టప్‌ల నుండి స్మార్ట్ సిటీల వరకు, MSMEలను వృద్ధి ఇంజిన్‌లుగా మార్చడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఆర్థిక సేవల రంగంలో పురోగతి ఉన్నప్పటికీ, డిజిటల్ అక్షరాస్యత, ఇంటర్నెట్ యాక్సెస్, ఆర్థిక అవగాహన పరంగా ఇప్పటికీ అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి." చెల్లింపు బ్యాంకులు, డిజిటల్ వాలెట్లు, బ్యాంకింగ్ కరస్పాండెంట్లు మారుమూల గ్రామాలకు ఆర్థిక సేవలను విస్తరించాయని తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అంతకుముందు చెన్నైకి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ స్వాగతించారు.

## నచ్చజెప్పినా వినలేదు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కూతురు కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్టు బీఆర్ఎస్ మహిళా నేతలు పలువురు స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ ఎంపీ మాలోత్ కవిత మాట్లాడారు. కవితకు నచ్చజెప్పినా ఆమె వినిపించుకోలేదనీ, కవితతోనే కేసీఆర్‌కు మచ్చ వచ్చిందనీ, కేసీఆర్ కూతురుగా ఆమెకు ఎక్కడికెళ్లినా లభించిన గౌరవాన్ని ఆమె నిలబెట్టుకోలేదని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి బయటికెళ్లి పార్టీ పెట్టిన ఎవరూ బాగుపడలేదని తెలిపారు. కవితను సస్పెండ్ చేస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని వారు స్వాగతించారు. సత్యవతి రాథోఢ్ మాట్లాడుతూ కవిత బీఆర్ఎస్ శ్రేణులను తన మాటలతో బాధకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేగుబంధం కన్నా కోట్లాది ప్రజలే ముఖ్యమని కేసీఆర్ నిరూపించారని తెలిపారు. పార్టీ తర్వాతే ఎవరైనా అని కేసీఆర్ సందేశమిచ్చారన్నారు. హరీశ్ రావు, కేటీఆర్‌లు కేసీఆర్‌కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నారన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్న సమయంలో కవిత పార్టీని ఇబ్బంది పెట్టారన్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మాట్లాడుతూ ప్రజలు ఆమోదించేలా కవిత వ్యవహారం లేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎంత ఆగ్రహం ఉందో కవితకు తెలుసా? అని ప్రశ్నించారు. కవిత భుజం మీద తుపాకీ పెట్టి ఎవరో కాలుస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ మాలోత్ కవిత కుటుంబం కన్నా పార్టీయే ముఖ్యమని కేసీఆర్ మరోసారి నిరూపించారని తెలిపారు. ఈ సమావేశంలో టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్ర, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ రజని సాయిచంద్, బీఆర్ఎస్ నేతలు సుశీలా రెడ్డి, సత్యవతి, చారులత, నిరోషా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములుకండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వం మానవీయకోణంలో, ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోని సిమెంట్, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. మంగళవారం హైదరా బాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి సిమెంట్, స్టీలు పరిశ్రమల యజమానులు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. వీటి నిర్మాణానికి ధరలు తగ్గించి నాణ్యమైన సిమెంట్, స్టీలును అందించాలని పరిశ్రమల యజమానుకు విజ్ఞప్తి చేశారు. "పేద కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అమలు అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తోంది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పరిశ్రమలు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. భవిష్యత్‌లో సిమెంట్, స్టీలు ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఏర్పడు తుంది, ఈ క్రమంలో పెద్ద, చిన్న అనే అంతరం లేకుండా కంపెనీలన్నీ ఒకే ధరకు సిమెంటు, స్టీలు సరఫరా చేయండి" అని వారికి మంత్రులు సూచిం చారు. పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడుల్లో ప్రభుత్వ పథకాలకు సిమెంట్ కంపెనీలు అందిస్తున్న ధరను సమావేశంలో వారు సమీక్షించారు. 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల సిమెంట్, 27.75 లక్షల మెట్రిక్ టన్నుల స్టీలు అవసరం అవుతుందని అధికారులు పరిశ్రమల యజమానులకు వివరించారు. పరిశ్ర మల శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా నికి అవసర మైన సామాగ్రిని సరఫరా చేసే అంశం పై త్వరలో సమావేశమై తుది ధరలు ఖరారు చేస్తామని కంపెనీల ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కలను నిజం చేస్తాం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కన్న కలలను నిజం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి రంగారెడ్డి జిల్లా వరకు గోదావరి నీళ్లిస్తామనీ, ఎస్ఎల్బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి నల్లగొండ జిల్లాలో 3.60 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చి, ఫ్లోరోసిస్‌ను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. వైఎస్ఆర్ చివరి కోరిక రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు అందరం కలిసికట్టుగా ముందుకెళ్తామని ప్రకటించారు. సుభాష్ పాలేకర్ చేసిన సూచనను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఒక విధానాన్ని రూపొందిస్తామని మాటిచ్చారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఎమెస్కో విజరు కుమార్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల, సీడబ్ల్యూసీ సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకులు సుభాష్ పాలేకర్‌కు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మెమెరియల్ అవార్డుతో పాటు రూ.25 లక్షల నగదు ప్రోత్సహకాన్ని అందజేశారు.

ప్రకృతి వ్యవసాయం చేస్తున్న డాక్టర్ సి.సుధ, డాక్టర్ సి.నాగేశ్వరరావు దంపతులను సన్మానించి అవార్డును అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను, రైతులను ఆదుకోవడంలో వైఎస్సార్ తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఫీజు రీఇంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్ తదితర పథకాలు భవిష్యత్తులో ఎవరూ సీఎం అయినా కూడా మార్చలేనంతగా ప్రజల కోసం ప్రవేశపెట్టినవని తెలిపారు. వైఎస్సాఆర్ ఆలోచనలతో కొనసాగుతున్న తమ ప్రభుత్వం ఆ పథకాలను మరింత మెరుగ్గా అమలు చేస్తున్నదని వివరించారు. వ్యవసాయాన్ని పండుగలా చేస్తానన్న వైఎస్సాఆర్ తీసుకున్న నిర్ణయాలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని తెలిపారు. ఉచిత కరెంట్ మొదలు అనేక పథకాల గురించి వైఎస్ చెప్పినప్పుడు సాధ్యం కాదన్న వారి సంఖ్య ఎక్కువగా ఉందనీ, అయితే వాటిని వైఎస్ఆర్ అమలు చేసి చూపించారని గుర్తుచేశారు. కేంద్రం సహకరించకపోవడంతో రాష్ట్రంలో రైతులు యూరియా సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలేకర్ చేసిన సూచన బాగుందనీ, సేంద్రీయ వ్యవసాయం దిశగా అడుగులు వేస్తామన్నారు. తనకు రాజకీయాల పట్ల మంచి అభిప్రాయం కలగడంలో ముఖ్యమంత్రిగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నాడు చట్టసభలో సమాధానమిచ్చిన తీరు కూడా కారణమన్నారు. ఈ తరంలో వైఎస్సాఆర్-కేవీపీ వంటి మిత్రులు ఉండరని కొనియాడారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆలోచనను, కాంగ్రెస్ భావజాలాన్ని రేవంత్ సర్కార్ అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రజల కోసం అనేక మంచి నిర్ణయాలను వైఎస్సాఆర్ తీసుకున్నారని చెప్పారు. అందరం కలిసి ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. భూపీందర్ సింగ్ హుడా మాట్లాడుతూ కె.ఎల్.రావు సమాధిని పునరుద్ధరించి బాగు చేయాలని సీఎం రేవంత రెడ్డిని కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రావడంలో దివంగత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డితో పాటు తన పాత్ర కూడా ఉందని తెలిపారు. మానవ సంబంధాలు నెరపడంలో వైఎస్సాఆర్‌కు సాటి లేదని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వైఎస్సాఆర్ చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నామని తెలిపారు.

స్నేహమంటే కేవీపీదే : రఘువీరారెడ్డి

వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆస్తుల కోసం పాకులాడుతుంటే స్నేహితునిగా కేవీపీ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని రఘువీరారెడ్డి తెలిపారు. స్నేహమంటే కేవీపీదేనని కొనియాడారు. రైతుల కోసం నిలబడ్డ వారే వైఎస్సాఆర్ వారసులని తెలిపారు.

గ్రామాల డబ్బులు పోకుండా ఆపాలి : సుభాశ్ పాలేకర్

ఒక్కో గ్రామం నుంచి రూ.4.20 కోట్ల ధనం అభివృద్ధి చెందిన దేశాలకు తరలిపోతున్నదని అవార్డు గ్రహీత సుభాశ్ పాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డబ్బులు తరలిపోవడమే గ్రామాల అభివృద్ధికి ప్రధాన ఆటంకమని తెలిపారు. ఆ నిధులు పోకుండా ఆపాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు, ఆర్గానిక్ ఫార్మింగ్ ప్రపంచానికి శత్రువులుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక విధానాన్ని రూపొందించి రాష్ట్రంలో కనీసం ఒక గ్రామాన్ని ఆదర్శంగా మారిస్తే అదే పెద్ద విప్లవం తెస్తుందని తెలిపారు. గ్రామాల నుంచి నిధులు వెళ్లకుండా ఆపగలిగితే అద్భుతం జరుగుతుందని వివరించారు. వైఎస్ఆర్ ఆశయం కోసం ప్రభుత్వానికి సహకరించేందుకు సిద్ధమని తెలిపారు.

## రైతులకు ఉచిత విద్యుత్‌పై వైఎస్సార్‌ది చెరగని ముద్ర: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: రైతులకు ఉచితవిద్యుత్‌పై మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హెూటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా.. వైఎస్సార్‌నే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.

## బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కారు పార్టీలో కార్చిచ్చు రేగింది. కేసీఆర్, కేటీఆర్ కవిత మధ్య ఇన్నాళ్లూ నలిగిన కుటుంబ వ్యవహారం చిలికి చిలికి గాలి వానలా మారి, ఒక్కసారిగా తీవ్ర రూపం దాల్చింది. గులాబీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసేదాకా వెళ్లింది. ఆమెను పార్టీ నుంచి బహిష్కరిస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

కవిత గత కొంతకాలంగా బీఆర్ఎస్ నేతలపైనా, ఆ పార్టీ అనుసరిస్తున్న తీరుపైనా విమర్శలు గుప్పిస్తోన్న విషయం విదితమే. తన తండ్రి, మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నారంటూ ఆమె పలుమార్లు వ్యాఖ్యానించారు. బీజేపీకి, బీఆర్ఎస్ దగ్గరవుతోందనీ, ఇది సరికాదంటూ తాను కేసీఆర్‌కు లేఖ రాశానని తెలిపారు. ఆఖరికి తాను లిక్కర్ కేసులో జైలు నుంచి బయటపడాలంటే బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనను సైతం తిరస్కరించారని వివరణ ఇచ్చుకున్నారు. ఇందుకు సంబంధించి తాను తన తండ్రికి రాసిన లేఖను కొందరు దెయ్యాలు కావాలనే బయటపెట్టారనీ, మీడియాకు లీకులిచ్చారనీ కవిత వాపోయారు.

తీన్మార్ మల్లన్నను ఉసిగొలిపి పొడుగ్గా ఉన్న నాయకుడొకరు తనపై విమర్శలు చేయించారంటూ హరీశ్‌రావు నుద్దేశించి ఆరోపణలు గుప్పించారు. ఇదే సమయంలో తీన్మార్ చేసిన కామెంట్లను ఖండిస్తూ పార్టీ నుంచి ఎవరూ స్పందించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిణామాల మధ్య 'తెలంగాణ భవన్'కు, కవితకు దూరం బాగా పెరిగింది. ప్రతీయేటా తన అన్న కేటీఆర్‌కు రాఖీ కట్టే కవితకు, కేటీఆర్ ఈసారి ఆ అవకాశాన్ని ఇవ్వలేదు. తాను ఇంటికి వచ్చి రాఖీ కడతానన్న కేటీఆర్ ఉద్దేశపూర్వకంగానే అందుబాటులో లేకుండా పోయారని ఆమె కంటతడి పెట్టుకున్నారు. తాజాగా అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న రోజే (సోమవారం) ఆమె%ౕ% కాళేశ్వరం ప్రాజెక్టు, దానిపై ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించటం తదితరాంశాలపై ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ జోగినేపల్లి సంతోశ్‌కుమార్, మెగా కృష్ణారెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వారి ముగ్గురి వల్లే తన తండ్రి కేసీఆర్‌కు అవినీతి మరకలు అంటుకున్నాయంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇదే పార్టీ నుంచి ఆమె బహిష్కరణకు కారణమైంది.

హరీశ్, సంతోశ్‌లపై ఆరోపణలు గుప్పించటం ద్వారా కవిత కాళేశ్వరం వ్యవహారంలో అవినీతి జరిగిందనే విషయాన్ని నిర్ధారించా రంటూ రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అధికార కాంగ్రెస్‌కు ఊతమిచ్చే విధంగా సొంత పార్టీ మనిషే ఇలా మాట్లాడితే%ౕ% అది అంతిమంగా అధినేతకు, పార్టీకి తీరని నష్టం చేకూరుస్తుందంటూ కేసీఆర్ ఆగ్రహించారు. అందుకే కవితను సస్పెండ్ చేసేందుకు ఆయన నిర్ణయిం చుకున్నారని తెలంగాణ భవన్ వర్గాలు తెలిపాయి.

మరోవైపు కవితపై బహిష్కరణ వేటు, తదనంతర పరిణామాలు ఎటువైపు దారితీస్తాయో అనేది ఆసక్తికరంగా మారింది. ఆమె కొత్త పార్టీ పెట్టబోతున్నారనీ, దాని పేరు తెలంగాణ భారత జాగృతి సమితి అనే ఊహాగానాలు కూడా ఉపందుకున్నాయి. కాదు.. కాదు.. ఆమె కాంగ్రెస్ లోకో, బీజేపీలోకో వెళతారనే వాదనలూ కొనసాగుతున్నాయి. కాగా కొద్ది నెలల క్రితం తెలంగాణ జాగృతి కోసం నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన కవిత, హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి కొద్ది దూరంలోనే మరో కార్యాలయాన్ని కొనుగోలు చేసి, మరమ్మతులు చేయించారు. ఒకవేళ పార్టీ నుంచి తనను బహిష్కరిస్తే, అప్పుడు కొత్త పార్టీ పెట్టాల్సి వస్తే, అందుకు ఆఫీసు అవసరమవుతుందని ముందుగానే కవిత ఊహించారు. అందుకే ఒక భవనాన్ని కొనుగోలు చేశారని వినికిడి. అంతిమంగా ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయి.. మున్ముందు అవి ఎవరికి లబ్ది చేకూరుస్తాయనేది వేచి చూడాలి

# యంగ్ బాయ్స్ యూత్ వినాయక మండపం వద్ద అన్న ప్రసాద వితరణ






ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 2: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామంలో యంగ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామవాసులు, చుట్టుపక్క గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యంగ్ బాయ్స్ యూత్ అధ్యక్షుడు జై డి విజయ్ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుండి కులాలకు అతీతంగా అన్ని కులాల వారు యంగ్ బాయ్స్ యూత్ సభ్యులుగా ఉంటూ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తూ యంగ్ బాయ్స్ సభ్యులు ప్రతి ఒక్క గ్రామ యువతకు, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని మాకు చాలా సంతోషంగా ఉంది. కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన యూత్ సభ్యులకు భక్తులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారికి ఇరవై ఒక రకాల ప్రసాదాలను సమర్పించడం జరిగింది. భవిష్యత్తులో మరింత వైభవంగా చేస్తామని సమాజానికి మా యూత్ ఆదర్శంగా ఉంటూ గ్రామ అభివృద్ధికై నిలబడతామని విజయ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి బృందం చే ఉచిత కంటి వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 2 ఇబ్రహీంపట్నం మండల పరిసర గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో తేదీ 04-09-2025 గురువారం రోజు ఉదయం 10:00 నుండి మధ్యానం 2:00 వరకు ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ ఆవరణలో లయన్ ఐ హాస్పిటల్ రేకుర్తి బృందంచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడును

ఎం ఆర్ హాస్పిటల్స్ ఉచిత సేవలు వినియోగించుకోవాలి

డా.రాజ్ కుమార్ అన్ని రకాల ఎమర్జెన్సీ ఆక్సిడెంట్ కేసులు పాము కాటు కేసులు చూడబడును. హాస్పిటల్స్ మెట్ పల్లి వారి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును ఇట్టి వైద్య శిబిరంనీ ఇబ్రహీంపట్నం మండల పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు అని కోరుచున్నాము అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు సెక్రటరీ సురకంటి జైపాల్ రెడీ క్యాషియర్ వేములవాడ చంద్రశేఖర్ తెలిపారు

# అండర్ 14 అండర్ 17 బాల బాలికల క్రీడల పోటీలు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 2 సెప్టెంబర్ 10వ తేదీ నుండి ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు. మంగళవారం ఎంఆర్సీ భవనంలో జరిగిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో ఈ క్రీడల తేదీలను ఖరారు చేశారు. అండర్ 14, 17 బాలబాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయి. అండర్ 14కు 2012 తర్వాత, అండర్ 17కు 2009 తర్వాత జన్మించిన విద్యార్థులు జనన



ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని మండల విద్యాధికారి మధు తెలిపారు

# జగిత్యాలలో జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం.







వైయస్సార్ కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి టీ,జీవన్ రెడ్డి


జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 2 జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఎస్ ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి నివాళులర్పించారు. జోహార్ వై ఎస్ ఆర్ వై ఎస్ ఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఫీజు రీయిం బార్స్మెంట్ ప్రవేశపెట్టి నిరుపేదలకు ఉన్నత, సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చారనీ ఆరోగ్యశ్రీ పథకంతో నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి ఆస్పత్రుల్లో లక్షలాది మందికి ఉచిత వైద్యం అందించి, నిరుపేదల గుండెల్లో నిలిచిపోయారనీ, సామాజికంగా వెనకబడిన ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారనీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించారనీ 108, 104 పథకాలతో లక్షలాది మందికి ప్రాణదానం చేశారనీ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంలో వై ఎస్ ఆర్ కృషి ఎనలేనిదనీ వై ఎస్ ఆర్ పంచ కట్టులోనే రైతు మూర్తీభవించే వాడని సకాలంలో పంట రుణాలు చెల్లించిన వారికి 5000 ప్రోత్సాహం అందించారనీ కల్లం కాడ మద్దతు ధర అందించారనీ రైతులకు భారం లేకుండా వై ఎస్ సేవలు చరిత్రలో నిలిచిపోయాయి. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఉచిత విద్యా, ఉచిత వైద్యం అమలు చేసిన ఘనత వై ఎస్ ఆర్ దనీ రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగించారనీ తెలంగాణ ఏర్పాటు తర్వాత రేషన్ కార్డులు జారీ నిలిపివేస్తే, కాంగ్రెస్ పాలనలో నిరంతరం రేషన్ కార్డులు జారీ చేస్తున్నామనీ అర్హతకు అనుగుణంగా రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు ఇల్లు మంజూరు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపునకు వై ఎస్ ఆర్ దూరదృష్టికి నిదర్శనమనీ అన్నారు హైదరాబాద్ కు మణికంఠంగా ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్ కు రూపకల్పన చేశారనీ గుర్తు చేశారు హైదరాబాద్ లో ఐ ఐ టీ ఏర్పాటు చేశారనీ. సాఫ్ట్వేర్ రంగం అభివృద్ధికి మూలం రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానమనీ చేవెళ్ల ప్రాణహిత ఏల్లంపల్లి ప్రాజెక్ట్, వరద కాలువ, మిడ్ మానేరు రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారనీ ఇలాంటి ఎన్ని కార్యక్రమాలు చేశారని జగిత్యాల లో పల్లె బాట చేపట్టి, 25 కోట్లు కేటాయించారనీ జగిత్యాల అభివృద్ధికి రాజశేఖర్ రెడ్డి సహకారం అందించారనీ అన్నారు ఇల్లు లేని నిరుపేదలకు నుకపల్లి లో భూ సేకరణ చేపట్టి, 4000 ఇళ్లు మంజూరు చేసిన ఘనత వై ఎస్ ఆర్ దనీ ఉద్యోగాల భర్తీ తో పాటు నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించారు. జగిత్యాల దాహార్తి తీర్చేందుకు 25 కోట్లు మంజూరు చేశారు.కేవలం 200 లకే నల్లా కనెక్షన్ అందించారు. రాజశేఖర్ రెడ్డి మృతి భారత దేశానికి తీరని లోటు.. తనకు వ్యక్తిగతంగా పూడ్చలేని లోటు అని అన్నారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగే అభివృద్ధి మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రముఖ గాయకురాలు సీతక్కకు ప్రత్యేక పూజలు చేసిన బ్రాహ్మణులు:....

## భారత యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం:.....



ప్రత్యేక పూజలు చేసుకుంటున్న సింగర్ సీతక్క






నాయకురాలు సీతక్కకు ఘనంగా సన్మానించిన భారత్ యూత్ సభ్యులు

నిర్మల్ జిల్లా కుబీర్ సెప్టెంబర్ 2 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామంలో ప్రముఖ గాయకురాలు అనంతపురం ముద్దుబిడ్డ కుబీర్ గ్రామానికి విచ్చేసి, కోమటివాడలో ఉన్న ""భారత్ యూత్""""వినాయకుని వద్ద ప్రధాన అర్చకులు సాయి ప్రసాద్ జోషిచే ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు సాయి ప్రసాద్ జ్యోషి వినాయకుని విశిష్టతను సీతక్కకు తెలియజేసి,మీరు మా వినాయకుని వద్దకు రావడం సంతోషకరంగా ఉందని తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రమోద్ జోషి,అభిషేక్ జోషి, మీనామాయి, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి, శాంతి భూషణ్ సెట్,లక్ష్మణ్, కందూర్ సాయి,బాలు, సాప అనిల్, జాదవ్ శైలేష్, రావుల నాగేష్, రాజు పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు

# బీసీల ఆశా జ్యోతి రేవంత్ రెడ్డి

## ముఖ్యమంత్రికి సారంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం,,,...





కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

నిర్మల్ జిల్లా సారంగాపూర్ సెప్టెంబర్ 2 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండల కేంద్రం లోని సారంగాపూర్ మార్కెట్ కార్యాలయం లో నిర్మల్, ముధోల్ నియోజకవర్గ ల ఇంచార్జ్ రాం భూపాల్ వర్మ, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజు నర్సయ్య, మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఆనాడు కామారెడ్డి లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ లు కల్పిస్తూ, మున్సిపల్ పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లులకు అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం అని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు నూరైనా బీసీలకు రిజర్వేషన్ లు అమలు చేస్తామని నిరూపించిన దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రశంశీచ్చినారు. బిసిల పట్ల చిత్త శుద్ధిలేని, బిజెపి, టి ఆర్ ఎస్ నాయకులు ఇప్పటి కైన కపట నాటకాలు మని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ యస్ భూ స్థాపితం కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమం లో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్,సారంగాపూర్ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది, మార్కెట్ వైస్ చైర్మన్ రాం శంకర్ రెడ్డి, %చీూఖ% ప్రసిడెంట్ ఎంబడి రాకేష్,మండల ఉప అధ్యక్షులు తేజ్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ లు కొత్త కాపు%బ% ఫోత రెడ్డి, సాద ప్రశాంత్, నాగోరావ్,అడెల్లి డైరెక్టర్ బట్టు భోజన్న, మండల యూవజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ షాపి, కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ మాజీ సర్పంచ్ పోత రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రాం రెడ్డి,కోర్వ నవీన్ రెడ్డి,సత్య పాల్ రెడ్డి, భూమారెడ్డి, మిర్ద సాయన్న,సూర్యం,శ్రీనివాస్ పడాల నర్సయ్య,కృష్ణ, శైలెందర్, రేగుంట గంగాధర్, తదితరులు నాయకులు కార్యకర్తలు


# జిల్లాలో 1నుండి 30 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలు. ఎస్పీ: అశోక్ కుమార్‌లి




జిల్లాఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 2 జిల్లాలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం, పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సమావేశాలు నిర్వహించరాదని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక కార్యక్రమాలను చేపట్టరాదని, అనుమతులు లేకుండా ఎలాంటి కార్యక్రమాలు చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు, ప్రజలు సహకరించాలని అన్నారు

# జగిత్యాలలో ఆన్లైన్ గేమ్ లకు బానిసై ఆత్మహత్య.



ఆత్మహత్య చేసుకున్న విష్ణువర్ధన్

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 2 పట్టణానికి చెందిన విద్యార్థి ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసైన 15 ఏళ్ల విష్ణువర్ధన్, తల్లి మందలించడంతో తీవ్ర మనస్థాపానికి గురై మంగళవారం ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 9వ తరగతి చదువుతున్న విష్ణువర్ధన్ తరచుగా ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతుండేవాడు. తల్లి మందలించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిధి అధ్యాపకుల పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

నిర్మల్ జిల్లా ముధోల్ సెప్టెంబర్ 2 అమృత్ తెలంగాణ ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య గారు ఒక ప్రకటనలో తెలిపారు . పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55% మార్కులు కలిగి ఉండాలన్నారు.అలాగే NET/SET/P.H.D గల అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు.సబ్జెక్టుల వారిగా రాజనీతి శాస్త్రము- 1,చరిత్ర- 1, గణిత శాస్త్రము- 1 ,భౌతిక శాస్త్రంలో- 1 ఖాళీలు (మొత్తం-4)ఉన్నట్లు పేర్కొన్నారు .అర్హులైన అభ్యర్థులు ఈనెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు భైంసా గోపాలరావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు. ఈనెల 6వ తేదీన భైంసా గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయని వారు పేర్కొన్నారు . ఇంటర్వ్యూలు ఉదయం 10:30 నుండి మొదలవుతాయని వారు పేర్కొన్నారు.ఇంటర్వ్యూలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని అని పేర్కొన్నారు.

# మణుగూరు సుందరయ్య నగర్‌లో దీపోత్సవం

మణుగూరు: : అమృత్ తెలంగాణ: మణుగూరు సుందరయ్య నగర్‌లో విజయ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా దీపాలతో కాంతులీనగా వెలిగిపోగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. చిన్నారులు, మహిళలు దీపాలను వెలిగించి స్వామివారికి ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.దీపోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, భక్తుల ఉత్సాహం చూస్తూ తిలకించారు ఈ కార్యక్రమంలో సుధా వెంకటేశ్వర్లు అక్కినపల్లి సత్యనారాయణ మేదరమెట్ల యాదగిరి నక్క సురేష్ రాహుల్ నక్క వాసు సెంట్రింగ్ ప్రసాద్ రాయగిరి నగేష్ ఎడారి శ్రీను బంకు శివ మహేష్ అశోక్ సంతు చక్రీధర్ బొబ్బ రవి తాళ్లపల్లి యాదగిరి గౌడ్ కుంట లక్ష్మణ్ సత్యనారాయణ సాత్విక్ ధర్మ తేజ ల్యాబ్ వెంకట్ మధుసూదన్ రెడ్డి బంటి మరియు కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# మెట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఆఫీసులో కవిత ఫ్లెక్సీల తొలగింపు.




మెట్ పల్లి అమృత తెలంగాణ సెప్టెంబర్ 2 ఎమ్మెల్సీ కవితను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన క్రమంలో మెట్పల్లి పట్టణంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆఫీసులో ఉన్న ఎమ్మెల్సీ కవిత ఫోటోలను, ఫ్లెక్సీలను బిఆర్ఎస్ నాయకులు తొలగించడం జరిగింది, బిఆర్ఎస్ పార్టీ,సభ్యుల గురించి అనుచిత వాక్యాలు చేసిన కవితని పార్టీ నుండి సస్పెండ్ చేసిన వార్త వినగానే బిఆర్ఎస్ కార్యకర్తలు హుటా హుటిగా ఎమ్మెల్యే ఆఫీసుకు చేరుకొని ఎమ్మెల్సీ కవిత ఫ్లెక్సీలను ఫోటోలను తొలగించడం జరిగింది.

# వినాయక నిమజ్జనం లో ఎలాంటి తప్పిదాలు జరగకుండా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 2 కోరుట్ల రూరల్ గణేష్ నిమజ్జనంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లు అధికారులను ఆదేశించారు. మంగళవారం గణేష్ నిమజ్జన ప్రాంతాలైన కోరుట్లలోని అంబేద్కర్ కాలనీ దగ్గర పెద్ద వాగు, మెట్పల్లిలోని వట్టి వాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డిఎస్పీ రఘు చందర్ పాల్గొన్నారు.వినాయక నిమజ్జనం లో ఎలాంటి తప్పిదాలు జరగకుండా పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు.

# బీసీల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం . చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు .



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ జిల్లా కుబీర్ సెప్టెంబర్ 2 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు మాజీ ఎమ్మెల్యే జీ.విట్టల్ రెడ్డి ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బీసీ సోదరులకు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కుబీర్ మండల కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద ప్రజల క్షేమం సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేసిందని , ఉచిత కరెంటు, మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనెలు కళ్యాన్, ఎక్స్ జెడ్పిటిసి శంకర్ చౌవాన్, ఎక్స్ పిఎసిఎస్ చైర్మన్ రాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ హైమద్, ఏఎంసీ డైరెక్టర్లు అరుణ్, రజ సింగ్, మాజీ సర్పంచులు బంక ఆనంద్, దత్తు గౌడ్, విజయ్ కుమార్,దేవేందేర్, దత్తురం పాటేల్,ఎక్స్ ఎంపిటిసి డి.నాగలింగం, బి.పెంటాజి మైనార్టీ నాయకులు జావిద్ ఖాన్, రావుప్, సీనియర్ నాయకులు సూది రాజన్న,బి.సాయినాథ్, k సాయినాథ్,n.మల్లేష్,సాహెబ్ రావు పటేల్,గంగయ్య, డి.బాలాజీ,అలికి దత్తు, డి.మహేష్,దత్తాత్రి,బాల ఆనంద్,మిలింద్,బక్కన్న మరియు తదితరులు ఉన్నారు.

# ప్రారంభోత్సవానికి ముందే పరేషాన్..

గన్నేరువరం :అమృత్ తెలంగాణ: రైతుల సౌకర్యార్థం మండలంలోని జంగపెల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మరొక అనుబంధ ఎరువుల దుకాణాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ప్రారంభోత్సవం చేయనున్న సందర్భంలో యూరియా వచ్చిందని సమాచారం మేరకు రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎరువుల దుకాణానికి చేరుకున్నారు. చాలా సేపు అక్కడే పడిగాపులు కాచారు. అయితే నిర్వాహకులు టోకెన్లు ఇచ్చి ఆ తర్వాత యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లైన్లో నిలబడిన ప్రతి రైతుకు ఒక్క బస్తా అయినా ఇవ్వాలని పట్టుబట్టారు. ఏవో కిరణ్మయి సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చ చెప్పారు. ఈరోజు టోకెన్లు ఇచ్చిన తర్వాత బుధవారం ఎరువుల దుకాణం ప్రారంభించి, ఎరువుల పంపిణీ చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు.

# పంచాయతీ ఎన్నికలు లేక కుంటుపడ్డ అభివృద్ధి



బిజెపి కండువా కప్పి బిజెపి పార్టీకి ఆహ్వానిస్తున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శాసనసభ్యులు పాయల్ శంకర్ సమక్షంలో బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరికలు రెండేళ్లుగా పంచాయతీ ఎన్నికలు లేక నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలంలో మంగళవారం జరిగిన పార్టీ చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంగి గ్రామ మాజీ ఎంపీటీసీ, మాజీ ఉప సర్పంచ్ తో పాటు పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో నిండు మనసుతో బీజేపీ పార్టీని ఆదరించిన ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు సాంగ్వి సైదపూర్ ఎంపీటీసీ సాంగ్వి. కిస్టు గారు. సైదపూర్ ఉపసర్పంచ్. వేలాది కిస్టు. సైదపూర్ పటేల్. దేవరావు. ప్రకాష్ కుమ్రా బీంరావ్ BRS పార్టీ కి చెందిన శాసన సభ్యులు పాయల్ శంకర్ సమక్షంలో బీజేపీ లో చేరడం జరిగింది. నాయకులు అస్తక్ సుభాష్. పోతారాజు రమేష్. సురేష్ .సురేష్. రాము. రోహిదాస్. తారు. దినేష్ మండల నాయకులు పాల్గొన్నారు

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.



ఎమ్మార్వో కు సూచనలు ఇస్తున్న నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ లక్ష్మణచందా మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. తీర్పెల్లి వాగు బ్రిడ్జి, చామన్ పల్లి వాగు బ్రిడ్జిలను పరిశీలించారు. వరద ఉధృతి వల్ల వాగుపై నుండి నీరు రావడంతో రాకపోకలకు, చుట్టుపక్కల పొలాలు ముంపుకు గురవుతున్నాయని తెలపడంతో అధికారులను ఆదేశించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, ముత్యం రెడ్డి, భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, శ్రీధర్ రెడ్డి, సురేష్, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు అధికారులు పాల్గొన్నారు

# జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి. భోజన్న,



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మర్యాదపూర్వం కలిసిన నూతన జిల్లా విద్యాధికారి జి భోజన్న

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి. భోజన్న, మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన డిఈఓ కు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన విద్యాశాఖ అధికారిగా తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని, జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో డిఈఓ తో పాటు విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

# నిర్మల్ పోలీస్ - మీ పోలీస్ ముధోల్

నియోజకవర్గఅమృత్ తెలంగాణ: కేంద్రమైన ముధోల్ గ్రామంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలైన ఏర్పాట్లు చేయటం జరిగిందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. ముధోల్ మంగళవారం జరిగే గణేష్ శోభాయాత్ర కోసం సుమారు 200 మంది పోలీసు అధికారులు, సిబ్బంది నియమించబడి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గణేష్ బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా జిఎం గార్డెన్లో సమావేశమై మధ్యాహ్నం ఎస్పీ పలు సూచనలు చేశారు. శాంతి భద్రతలు కాపాడడమే మన ప్రధానకర్తవ్యమని, ప్రతి ఒక్కరు తమ తమకు కేటాయించిన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ శోభాయాత్రలో పాల్గొనే భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రూట్ మ్యాప్ ప్రకారం శోభాయాత్ర సాఫీగా కొనసాగే విధంగా చూడాలన్నారు. శోభాయాత్ర మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా బారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ పోలీసు విభాగం తరపున బలమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముధోల్ గ్రామంలో ముఖ్య రహదారులపై ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తూ, ప్రత్యేక పోలీసు బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతల భంగం కలిగించే ఎటువంటి సంఘటనలుజరగకుండా సమన్వయంతో, ఓపికతో పనిచేయాలని సూచించారు.గణేష్ శోభాయాత్ర రూట్‌ను పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, నిమజ్జన ఘాట్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద అదనపు బందోబస్తు అమలు చేయాలని ఆదేశించారు.

# లిమా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ కు మాజీ కేంద్రమంత్రి పరామార్శ...







ఆంజనేయులు మాతృమూర్తి ఫోటోకు నివాళులు అర్పించిన మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలచారి

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 2 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలం ధర్మోరా గ్రామానికి చెందిన మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు మాతృమూర్తి క్రీ:శే: గాంగుబాయి, అనారోగ్యంతో 4 రోజుల క్రితం చనిపోయిన విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రి వర్యులు సముద్రాల వేణుగోపాల చారి దర్మోరలో ఆంజనేయులు మాతృ మూర్తి ఫోటోకు నివాళులు అర్పించారు. అనంతరం ధైర్యంగా ఉండాలని కోరడం జరిగింది.వారి వెంట ముధోల్ ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, , పిఎస్ ఎస్ చైర్మన్ రత్నాకర్ రావు , లోకేశ్వరం మండల మాజీ ఎంపీపీ మామిడి నారాయణ రెడ్డి, ,కాంగ్రెస్ పార్టీ లోకేశ్వరం మండల అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి, ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి,

కాంగ్రెస్ పార్టీ ముదోల్ నియోజక వర్గ యూత్ అధ్యక్షులు షేపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల శ్రీనివాస్,అర్ష ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ఆర్

## వారి సేవలు ఎన్నటికీ మరువలేనివి - బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



వైయస్ రాజశేఖర్ రెడ్డి అమరే అంటూ నినాదాలు అర్పిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహానేత వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనాడు అయన చేసిన సేవలను కొనియాడుతూ నినాదాలు చేసారు. అనంతరం బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి, పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఆయన పాలనలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ సరఫరా, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు ఆనాడు సమాజంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఒక బలమైన పునాది వేశాయని గుర్తుచేశారు. రైతు కోసం, పేదల కోసం, విద్యార్థుల కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా అనేక మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ పథకాలు ఆయన ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు, సామాజిక న్యాయం పట్ల ఆయన దృష్టికి నిదర్శనమన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చడానికి మనం అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, NSUI మండల అధ్యక్షులు మర్సకోల్ల గౌతం, sk అలీమ్, సమీ ఉల్లా ఖాన్, md అఫ్సర్, మోర్తుజా, md వసీం, రెండ్ల రాజన్న, దేవాజీ, రహీమ్, sk అజిజ్, సంటెన్న , ప్రశాంత్, అక్షయ్, దినేష్, ప్రేమ్, దినేష్, అఫ్సర్ ఖాన్, అజిమ్ ఖాన్, రాకేష్, తరుణ్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సారంగాపూర్ మండలం చించోలి (బి) సమీపంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తరగతి గదులు వసతి గృహ గదులు, పాఠశాల పరిసర ప్రాంతాలు, వంట గదిలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, మెరుగైన వసతులు కల్పించాలన్నారు. పాఠశాల ఆవరణలో నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతిరోజు అన్ని పూటల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని చెప్పారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న విద్య, కల్పిస్తున్న వసతులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయో అని అడిగారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థులకు వండిన ఆహార నాణ్యతను పరిశీలించారు.

# కరీంనగర్ లో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

కరీంనగర్ :అమృత్ తెలంగాణ: జనసేనాని, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. డాక్టర్ స్ట్రీట్‌లో అభిమానులు, జనసైనికులు తరలివచ్చారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి అభిమానులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం బాణసంచా కాల్చి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పవన్ కళ్యాణ్ ఆశయాలను, ప్రజలకు ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మనోజ్ కుమార్, మహేష్, సందీప్, హరీష్, సాయి కిరణ్, నరేష్ తో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో జరుగుతున్న డిజిటల్ జనరల్ క్రాప్ట్ ఎస్టిమేషన్ సర్వేను లోపాల్లేకుండా ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. సర్వే ప్రక్రియలో ప్రతి అధికారి పూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పొరపాట్లు లేకుండా సర్వే చేయడం వల్ల పంట దిగుబడి రేట్ల అంచనాలు పారదర్శకంగా వెలువడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కొద్ది రాష్ట్రాల్లో మాత్రమే ఈ డిజిటల్ సర్వే అమలులో ఉందని, దీని ద్వారా ఖచ్చితమైన పంట దిగుబడి వివరాలు లభిస్తాయన్నారు. మొత్తం 68 పంటలపై ఈ సర్వే నిర్వహించాలని, రైతుల సమస్యలను తెలుసుకొని వారికి సరైన అంచనాలు అందించడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అలాగే, ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందేలా అధికారులు వెంటనే సర్వే చేసి, నివేదికలను సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ , బీసీ స్టడి సర్కిల్ ఆద్వర్యం లో గ్రూప్ 1,2,3,4, RRB, SSC, బ్యాంకింగ్ ల పై 5 నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఫిబ్రవరి నుండి జూన్ వరకు ఆరీఆర్బీ ఎస్ఎస్సీ బ్యాంకింగ్ ఉచిత శిక్షణ 100 మందికి ఇవ్వడం జరిగిందనీ, ఈ నెల సెప్టెంబర్ 2025 సంవత్సరంలో గ్రూప్స్ 1,2,3,4 ఆర్ఆర్బి ఎస్ఎస్సి బ్యాంకింగ్ ఐదు నెలల ఉచిత శిక్షణ ఫౌండేషన్ కోర్స్ 100 మంది అభ్యర్థులతో ఈ రోజు నుండి ప్రారంభించడం జరిగినదని, వీరికి ప్రతి నెల 1000 రూపాయల స్టైపెండ్ ఇస్తున్నామని తెలిపారు. 2023 - 24, 2024 - 25 సంవత్సరంలలో దాదాపు 650 మంది శిక్షణ తీసుకోగ 178 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు మాసపత్రికలు న్యూస్ పేపర్లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. లైబ్రరీ , స్టడీ హాల్ ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా 250 మంది ప్రతిరోజు విద్యనభ్యసిస్తున్నారని, ప్రతిరోజు ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా 10 am to 5pm రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి అధ్యాపకులు బోధిస్తున్నారని ఆన్నారు. .పోటీ పరీక్షలలో ఎలా చదవాలి? ఏ విధంగా ఉద్యోగం సాదించాలి? మొదలైన అంశాలను తెలియజేయడం, టెలిగ్రామ్ గ్రూప్ ద్వారా 15000 వేల మందికి విద్యా ఉద్యోగ సమాచారం అందించడం , వాట్సాప్ గ్రూప్ ద్వారా 10,000 మందికి విద్య ఉద్యోగ సమాచారం అందించడం, నిపుణులైన అధ్యాపకుల చేత ఉచిత శిక్షణ డైలీ, వారంతపు, పూర్తి పరీక్షలను నిర్వహించడం, విద్యార్థులకు తమపై తమకు నమ్మకం పట్టుదల క్రమశిక్షణ తీవ్ర తపన కచ్చితంగా ఉద్యోగం సాధించే విధంగా వీలైనాన్ని ఎక్కువగా నమూనా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ ఐదు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణా పూర్తి చేసుకొని ఉ ద్యోగాలు సాధించిన వారిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, డైరెక్టర్, రిటైర్డ్ ప్రొఫెసర్, విజయబాబు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## నార్నూర్ నీతి ఆయోగ్ అస్పరేశనల్ మండలం పై కలెక్టర్ సమీక్ష






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా నర్నూర్ ఆశావహ మండల కార్యక్రమం పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు నర్నూర్ బ్లాక్ డెల్టా ర్యాంకింగ్ జూలై / ఆగస్టు నెలల కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ (KPI) డేటా అన్ని శాఖల నడుస్తున్న , మంజూరైన పనులు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ మంజూరైన పనులు (EGS మరియు ఇతరులు) పాఠశాల AAPC పనులు రహదారి పనులు / పంచాయతీ రాజ్, ఆర్/బీ, గిరిజన సంక్షేమ విభాగం కాంట్రాక్టర్లతో వరద నష్టపరిహార పనులు - పంచాయతీ రాజ్, ఆర్/బీ, గిరిజన సంక్షేమ విభాగం రూ.1 కోటి మంజూరు పనుల పురోగతి, వినియోగ ధృవపత్రాల (UCs) సమర్పణ కలెక్టర్ మంజూరైన పనులను గడువులోగా పూర్తి చేయాలని, వరద పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని, అభివృద్ధి పనులపై కఠినమైన పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. సమావేశానికి నర్నూర్ కార్యక్రమ అధికారి, ఆరోగ్య, పోషణ, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి, పశుసంవర్ధక, సాగునీరు, పంచాయతీ రాజ్, ఆర్/బీ, గిరిజన సంక్షేమ శాఖ, టీ-ఫైబర్ విభాగాలు నర్నూర్ ఎం.పి.డి.ఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా శాఖల మధ్య సమన్వయంతోనే ఆశావహ మండల లక్ష్యాలను సాధించగలమని స్పష్టం చేశారు

## ముధోల్ లో ప్రారంభమైన గణేష్ శోభయాత్ర ..



ముధోల్ : అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మంగళవారం మధ్యాహ్నం గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభమైంది. ముందుగా రామాలయంలో ఏర్పాటు చేసిన సర్వజనిక్ గణేష్ మండపంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అడిషనల్ ఎస్పీలు, ఉత్సవ సమితి సభ్యులు, బిడిసి, గణేష్ మండప నిర్వాహకులు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం నిమజ్జన శోభాయాత్ర ప్రారంభం అయింది. ముధోల్ లోని ఆయా గల్లీలో గణేష్ విగ్రహాల ను ప్రత్యేక వాహనంలో అలంకరించి, యువకుల, పిల్లల నృత్యాలు, మద్య శోభాయాత్ర సాగనుంది. ఇందుకు పోలీసుల భారీ బందోబస్తు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో భైంసా ఎఎస్పీ అవినాష్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు .ఇద్దరు ఎఎస్పీలు, 6గురు సిఐలు, 20 మంది ఎస్ఐ లు, 200 మంది స్పెషల్ పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## అందమైన గులాబీలా మృణాల్ మెరుపులు




గులాబీల మధ్య నవ్వుతూ.. మృణాల్ ఠాకూర్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో వసంతాన్ని స్వాగతించేసింది. గులాబీల మధ్య నవ్వుతూ.. మృణాల్ ఠాకూర్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో వసంతాన్ని స్వాగతించేసింది. కోస్మోపాలిటన్ మ్యాగజైన్ కోసం ఆమె చేసిన ఈ ఫోటోషూట్ ఎంతో బ్యూటీఫుల్ గా ఉంది. పూలతో ముడిపడిన రంగుల దుస్తులు మరింత అందంగా హైలెట్ అయ్యాయి. పింక్, గ్రీన్, క్రీమ్ రంగుల్లో ఉండే డ్రెస్సులతో ఆమె వేసిన పోజులు మనసును తాకేలా ఉన్నాయి. ఈ ఫోటోలు ఆమెలోని ఫెమినిన్ గ్లామర్‌తో పాటు ఇంటెన్సిటీని కూడా చూపిస్తున్నాయి. తెలుగు ప్రేక్షకులకు 'సీతారామం' చిత్రంతో చాలా దగ్గరైన మృణాల్.. ఆ తర్వాత 'హాయ్ నన్న' లాంటి సినిమా ద్వారా మంచి గుర్తింపు పొందింది. తక్కువ సమయంలోనే దక్షిణాది పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. నటనలో ఆమె చూపించిన హావభావాలను ఇప్పటికే అన్ని వర్గాల ఆడియెన్స్ మెచ్చుకుంటారు. అదే అనుభూతిని ఈ ఫోటోల్లో కూడా పలికిస్తోంది. ఇక ఈ ఫోటోషూట్‌కు 'బ్లూమింగ్ ఇన్‌టు ఏ న్యూ సీజన్' అనే క్యాప్షన్ పెట్టిన మృణాల్.. వసంతాన్ని, కొత్త ప్రారంభం అంటూ అందమైన వివరణ ఇచ్చింది. ఫోటోషూట్ కోసం ఆమె ఫ్లవర్ ఆర్ట్‌ని పటిష్టంగా ఉపయోగించిన విధానం, బ్యాక్‌డ్రాప్ డిజైన్ వరకు అన్నీ ప్రత్యేకంగా నిలిచాయి. మొత్తానికి మృణాల్ ఠాకూర్ తన ఫోటోషూట్‌తో మరోసారి ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది. ఇక ఆమె సినిమాల విషయానికి వస్తే.. మంచి విజయాలు వచ్చిన తరువాత కూడా అమ్మడు తొందర పడకుండా నెమ్మదిగా కంటెంట్ ఉన్న సినిమాలను సెలెక్ట్ చేసుకుంటోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ 2, పూజా మేరీ జాన్ లాంటి సినిమాల్లో నటిస్తోంది. అలాగే తెలుగులో అడివి శేష్ డెకాయిట్ లో కూడా ఆమె హీరోయిన్ గా నటిస్తోంది.

## బీచ్‌లో అందాల బికినీ శిల్పం



తాజాగా మరోసారి అంతా షాక్ అయ్యే విధంగా బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వేదిక వార్తల్లో నిలిచింది. రెండు దశాబ్దాల క్రితం తమిళ్ మూవీ 'మద్రాసి' సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ వేదిక. ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అయినా, నాలుగు పదుల వయసుకు చేరువ అయినా కూడా వేదిక అందం ఏమాత్రం తగ్గలేదు. ఈమధ్య కాలంలో వేదిక సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. కెరీర్ మొదటి నుంచి అందంగా, గ్లామర్ గా కనిపిస్తూ వస్తున్న వేదిక ఇప్పుడు కూడా ఏమాత్రం తగ్గకుండా అందంగా కనిపిస్తూ సోషల్ మీడియాలో నెటిజన్స్‌ను కవ్విస్తోంది. తాజాగా మరోసారి అంతా షాక్ అయ్యే విధంగా బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వేదిక వార్తల్లో నిలిచింది. ప్రీ రిలీజ్ ఈవెంట్ బిగ్ ట్విస్ట్! తెలుగులో 2007లో నందమూరి కళ్యాణ్ రామ్‌తో కలిసి 'విజయదశమి' సినిమాతో అడుగు పెట్టిన వేదిక ఆ తర్వాత చాలా తెలుగు సినిమాల్లో నటించింది. కానీ ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. తెలుగులో ఈమె బాలకృష్ణకు జోడీగా రూలర్ సినిమాతో నటించి మెప్పించింది. ఆ తర్వాత బంగార్రాజు సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలుగులో ఈమె గత ఏడాది రజాకార్, ఫియర్ సినిమాల్లో నటించి మెప్పించింది. గత ఏడాదిలోనే ఒక తమిళ్ సినిమాను కూడా చేయడం ద్వారా గత ఏడాది బిజీ బిజీగా ఉంది. ఈ ఏడాది రెండు లేదా మూడు సినిమాలతో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే గన అనే కన్నడ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదే ఏడాదిలో మరో రెండు సినిమాలతో వేదిక ప్రేక్షకుల ముందుకు వస్తుందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 4.2 మిలియన్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న వేదిక రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇప్పటికే చాలా సార్లు బికినీ ఫోటోలను షేర్ చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు మరోసారి టూ పీస్ బికినీతో బీచ్‌లో ఫోటోలకు ఫోజ్ ఇచ్చి అందాల శిల్పమా అంటూ అంతా ఆశ్చర్య పోయే విధంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్లే వేదిక కి ఇంకా వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. అయితే స్టార్ హీరోల సినిమాలో నటించకున్నా ఈ స్థాయిలో పాపులారిటీ దక్కించుకుని, ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకోవడం ఈమెకు మాత్రమే చెల్లిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో మోడలింగ్ చేసిన ఈమె ప్రముఖ కంపెనీకి చెందిన యాడ్స్‌లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుని సినిమాల్లో ఆఫర్లు సొంతం చేసుకుంది. పలు అవార్డులను రివార్డులను, రికార్డ్‌లను సొంతం చేసుకున్న వేదిక ముందు ముందు అయినా తన అందంకు తగ్గ స్థాయిలో ఆఫర్లను సొంతం చేసుకుంటుందేమో చూడాలి

## చక్కనమ్మల స్నేహం అలా కుదిరింది!

బాలీవుడ్ యువనాయికలు సారా అలీఖాన్- జాన్వీ కపూర్ ల మధ్య స్నేహం అభిమానులకు కొత్తేమీ కాదు. ఈ జోడీ తరచుగా వెకేషన్ స్పాట్స్ నుంచి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు. ఇటీవలే ఆ ఇద్దరూ కలిసి కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించినప్పటి ఫోటోలు వైరల్ అయ్యాయి. సారా అలీ ఖాన్ - జాన్వీ కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించిన ఫోటోలను అభిమాన సంఘాలు పోస్ట్ చేయగా వాటిలో ఇద్దరూ శివుడిని ప్రార్థిస్తూ కనిపించారు. అంతకుముందు కూడా వీరిద్దరూ రణవీర్ సింగ్ 'ది బిగ్ పిక్చర్' అనే టీవీ షోలో కనిపించారు. తమ మధ్య స్నేహం గురించి మాట్లాడారు. ఎపిసోడ్ సమయంలో రణవీర్- జాన్వీ -సారాలను వారి స్నేహం (స్నేహితులు) గురించి ఎక్కువగా అడిగాడు. నిజానికి ఆ ఇద్దరికీ కామన్ ఫ్రెండ్స్ ఉన్నారు. కాలక్రమంలో స్నేహం కుదిరింది. జాన్వీ అందించిన వివరాల ప్రకారం.. ఆ ఇద్దరికీ చిన్నప్పటి నుంచి పరిచయం ఉంది. నేను సారాను ఒక అవార్డు ఫంక్షన్ లో మొదటిసారి కలిశాను.




## ఎర్ర చీర కట్టులో సంయుక్త



రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంయుక్త మీనన్ తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. మలయాళ సినిమా పాప్‌కార్న్‌తో దాదాపు దశాబ్ద కాలం క్రితం సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సంయుక్త మీనన్. వరుసగా మలయాళ సినిమాలు చేస్తూ వచ్చిన ఈమెకు 2018లో కలరి అనే తమిళ సినిమాలో నటించే అవకాశం దక్కింది. అత్యధిక మలయాళ సినిమాల్లో నటించిన సంయుక్త మీనన్ ఆ తర్వాత తమిళ్‌లో ఎక్కువ సినిమాల్లో నటించింది. ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు కూడా పలు సినిమాలతో సుపరిచితురాలు అయింది. తెలుగులో ఈమె భీమ్లా నాయక్ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి విరూపాక్ష సినిమాతో భారీ విజయం దక్కింది. తెలుగులో వరుసగా సార్, విరూపాక్ష, బింబిసార సినిమాలతో సక్సెస్‌లు దక్కాయి. దాంతో ఈ అమ్మడు ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం తెలుగులో ఈమె మూడు సినిమాల్లో నటిస్తోంది. మూడు సినిమాలు సైతం ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న అఖండ 2 సినిమాలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రాలేదు. నారి నారి నడుమ మురారి సినిమాలోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com